కాంగ్రెస్‌లో జోష్

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల ఫలితాలు రావడంతో ఉత్కంఠకు మంగళవారం తెరపడింది. విజేతలెవరో తేలిపోయింది. రెండు నియోజకవర్గాలను హస్తగతం చేసుకుంది. నల్లగొండలో కుందూరు రఘువీర్‌రెడ్డి రికార్డు మెజార్టీతో గెలుపొందారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నల్లగొండలోని ఎఫ్‌సీఐ గోదాములో, భువనగిరి లోక్‌సభకు సంబంధించి భువనగిరిలోని ఆరోరా కాలేజీ ప్రాంగణంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. నల్లగొండలో కలెక్టర్ దాసరి హరిచందన, భువనగిరిలో హనుమంతు కే. జెండగే కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.


నల్లగొండలో కౌంటింగ్ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హరిచందన


నల్లగొండలో తనిఖీ చేసిన అనంతరం పంపిస్తున్న పోలీసులు


నల్లగొండలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి


లెక్క చూసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి






కౌంటింగ్ సెంటర్ నుంచి వెనుదిరుగుతున్న కంచర్ల కృష్ణారెడ్డి


కిరణ్ విక్టరీ


బాధ్యత పెరిగింది


భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యేల విజయదరహాసం


కౌంటింగ్ వివరాలు తెలుసుకుంటున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు


నల్లగొండలో ఈవీఎంలు తీసుకెళ్తున్న సిబ్బంది


భువనగిరిలో కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్తున్న క్యామ మల్లేష్


పార్టీల ఏజెంట్లకు ఈవీఎం చూపిస్తున్న సిబ్బంది


కేశరాజుపల్లి దేవాలయంలో రఘువీర్‌రెడ్డి పూజలు


కౌంటింగ్ హాల్‌లోనే భోజనం చేస్తున్న సిబ్బంది


భువనగిరిలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ


తల్లిదండ్రులతో రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు


హలో.. అన్నా గెలిచేశాం

కార్యకర్తల కష్టం వెలకట్టలేనిది

నల్లగొండ, జూన్ 4: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాం గ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకుల కష్టం వెలకట్టలేనిదని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాకేంద్రం శివారు అనిశెట్టిదుప్పలపల్లి వద్ద పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో 9 నుంచి 12 నుంచి స్థానాలు వస్తాయనుకున్నామన్నారు. తనతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

ఎంపీ రఘువీర్‌ను అభినందించిన ఎమ్మెల్యే పద్మావతి

నల్లగొండ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన కుందూరు రఘువీర్‌రెడ్డిని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విక్టరీ చిహ్నం చూపుతున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు

అప్పుడూ.. ఇప్పుడూ కాంగ్రెస్‌దే హవా

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూన్ 4: గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల మెజార్టీతో పోలీస్తే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్‌ఎస్‌కు వచ్చిన ఓట్లతో పాటు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఈ విధంగా ఉంది. నల్లగొండ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 54,332 ఓట్ల మెజార్టీ రాగా, ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థికి నల్లగొండ నియోజకవర్గంలో 55,926 ఓట్లు మెజార్టీ వచ్చింది. బీజేపీకి 54,675ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థికి 25,067ఓట్లు మాత్రమే వచ్చాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బత్తుల లక్ష్మారెడ్డికి 48,782ఓట్ల మెజార్టీ రాగా ఎంపీ ఎన్నికల్లో కుందుర్ రఘువీర్‌కు 69,745 ఓట్ల మెజార్టీ వచ్చింది. బీజేపీకి 35,922ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 28,565 ఓట్లు వచ్చాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కుందూర్ జైవీర్‌రెడ్డికి 55,849 ఓట్ల మెజార్టీ రాగా, ఎంపీ ఎన్నికల్లో ఆయన సోదరుడు రఘువీర్‌రెడ్డికి 81031 మెజార్టీ రాగా, బీఆర్‌ఎస్‌కు 31403 ఓట్లు, బీజేపీకి 29,609 ఓట్లు వచ్చాయి, దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు గత అసెంబ్లీ ఎన్నికల్లో 30021ఓట్ల మెజార్టీ రాగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 69735 ఓట్ల మెజార్టీ రాగా, బీఆర్‌ఎస్‌కు 41483 ఓట్లు, బీజేపీకి 38,868 ఓట్లు వచ్చాయి.

సూర్యాపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో 4,605ఓట్ల మెజార్టీ రాగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 69,320 ఓట్ల మెజార్టీ లభించింది. బీజేపికి 33,687, బీఆర్‌ఎస్‌కు 33,553 ఓట్లు వచ్చాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్‌రెడ్డికు గత అసెంబ్లీ ఎన్నికల్లో 44,888ఓట్ల మెజార్టీ రాగా పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డికి 108014 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్‌కు 26,786, బీజేపీకి 22,771ఓట్లు వచ్చాయి. కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డికి 58,172 ఓట్ల మెజార్టీ రాగా, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 98,659 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ 28,563, బీజేకి 21,738 ఓట్లు వచ్చాయి.

అసెంబ్లీ ఫలితాలు మించి ఓట్లు

నల్లగొండ/నల్లగొండ టౌన్, జూన్ 4: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి నల్లగొండ నియోజకవర్గం నుంచి 55,926ఓట్ల మెజార్టీ లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54,332ఓట్ల మెజార్టీ రాగా కొనసాగింపుగా పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు 55,926ఓట్లు వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నిలకంటే 1,594ఓట్లు అధికంగా వచ్చాయి. వాస్తవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనకు వచ్చిన మెజార్టీ కంటే 75 వేల నుంచి లక్ష వరకు రఘువీర్‌రెడ్డికి రావాలని ప్రచారం చేశారు. ఆశించిన స్థాయిలో కాకుండా స్వల్ప ఓట్లు అధికంగానే వచ్చాయి. అయితే అనుహ్యంగా నల్లగొండ నియోజకవర్గంలో బీజేపీకి రెండో స్థానం లభించగా, బీఆర్‌ఎస్ మూడోస్థానానికి పరిమితమైంది. నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 54,675ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి 53,073ఓట్లు రాగా ఆయన సోదరుడు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 25,067ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. భూపాల్‌రెడ్డికి వచ్చిన ఓట్లలో కృష్ణారెడ్డికి 50శాతం ఓట్లు లోపు రావడం విశేషం.

తుంగతుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ

మోత్కూరు: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ స్థానం నుంచి తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భారీమెజార్టీ లభించింది. గతఅసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ 51,094 ఓట్ల మెజార్టీ సాధించగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి 63,409 ఓట్ల మెజార్టీ సాధించారు. బీఆర్‌ఎస్ రెండో స్థానంలో నిలువగా, బీజేపీ మూడో స్థానంలోకి వెళ్లింది. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,59,265 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 1,03,087 ఓట్లు, బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు 39,678 ఓట్లు, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 32,964 ఓట్లు, సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు 2,646 ఓట్లు వచ్చాయి.

పట్టు నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సామేల్ తనకు వచ్చిన మెజార్టీ (51,094)కన్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి(63,409) 12వేల ఓట్లకు పైగా అధిక మెజార్టీ సాధించిపెట్టి నియోజకవర్గంలో పూర్తి పట్టు నిలుపుకున్నారు. భువనగిరి ఎంపీ పరిధిలోని ఏడు అసెంబ్లీల పరిధిలో తుంగతుర్తిలోనే కిరణ్‌కుమార్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ లభించింది. సామేల్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ఆధీనంలో ఉన్న మోత్కూరు, తిరుమలగిరి మునిసిపాలిటీలు కాంగ్రెస్ వశమయ్యాయి. కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల నాటి కన్నా ఇప్పుడు మెజార్టీ పెరుగడంతో ఎమ్మెల్యే సామేల్ కృషి ఫలించింది.

రఘువీర్‌రెడ్డికి లక్ష ఓట్లకు పైగా మెజార్టీ

హుజూర్‌నగర్: నల్లగొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి హుజూర్‌నగర్ అసెంబ్లీలో భారీ ఆధిక్యత లభించింది. రఘువీర్‌రెడ్డి రూ.5,59,906 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించగా హుజూర్‌నగర్‌లో లక్షా 5వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ లభించింది. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ్‌కంటే డబల్ మెజార్టీ లభించింది. ఉత్తమ్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 44,888 ఓట్ల ఆధిక్యం వచ్చింది. రఘువీర్‌కు రెండింతలు రావడం గమనార్హం. కాగా ఎంపీ ఎన్నికల ప్రచార సభల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రఘువీర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ అందిస్తానని శపథం చేశారు. ఆ హామీ మేరకు ప్రజలు అంతకుమించి 5వేల ఓట్లు అదనంగా అందించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో బూత్ కార్యకర్తల స్థాయిలో పటిష్ఠమమైన బృందాలను ఏర్పాటుచేశారు. బూత్ కన్వీనర్లతో పాటు మునిసిపల్ వార్డుల్లో కమిటీల అధ్యక్షులు, కౌన్సిలర్లు ఒక్కో బూత్‌కు సంబంధించి 15 మందిని ఏర్పాటుచేసి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను రప్పించడంలో సఫలీకృతమయ్యారు.

మిర్యాలగూడలో మూడో స్థానంలో బీఆర్‌ఎస్

మిర్యాలగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి నియోజకవర్గంలో అత్యధికంగా 99వేల 490 ఓట్లు పడ్డాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,36,343 వుండగా మే 13న జరిగిన ఎన్నికల్లో 1,73,334 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 99,490 ఓట్లురాగా బిజేపికి 36,510, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 28,981 ఓట్లు వచ్చాయి. రఘువీర్‌రెడ్డికి నియోజకవర్గంలో 62,980 మెజార్టీ లభించింది. అనూహ్యంగా బిజేపి పుంజుకోవడంతో బిఆర్‌ఎస్ మూడోస్థానికి పరిమితమైంది. బిజేపి నేతలు, కార్యకర్తల్లో జోష్ పెరగగా బిఆర్‌ఎస్ కార్యాలయం వెలవెలబోయింది.